క్లుప్తంగా

విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

అద్దంకి రూరల్: పదో తరతగతి, ఇంటర్మీడియేట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ఈనెల 25వ తేదీన ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 500 మార్కులు, ప్రైవేటు పాఠశాలలో చదివిన విద్యార్థులు 550 మార్కులు, ఇంటర్ ప్రభుత్వ కళాశాలలో 850 మార్కులు, ప్రైవేటు కళాశాలలో 900 మార్కులు సాధించిన ఉమ్మడి ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ విద్యార్థులు ఈనెల 18లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విశ్వబ్రాహ్మణ విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ అద్దంకి అజయ్‌కుమార్ 99499 44812కు వాట్సాప్ ద్వారా దరఖాస్తులు పంపాలని కోరారు. వివరాలకు జిల్లా సంఘం అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి 99896 46378 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

రాతి ముఖ మండప నిర్మాణానికి విరాళం

అద్దంకి: జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన రాతి ముఖ మండప నిర్మానానికి దాతలు విరాళాలు అందజేస్తున్నారు. దానిలో భాగంగా శుక్రవారం వేరియంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అధినేత అడుసుమల్లి కిషోర్‌బాబు, పార్వతి దంపతులు రూ.1,00,116 ఏసీ తిమ్మనాయుడికి అందజేశారు. ఈసందర్భంగా దాతలను ఏసీ అభినందించారు.

డ్రోన్‌లు అందజేసిన దాతకు సత్కారం



బల్లికురవ: నేర నియంత్రణ, అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించేందుకు దాతలు డ్రోన్‌లు అందించడం అభినందనీయమని సంతమాగులూరు సీఐ వెంకటరావు అన్నారు. శుక్రవారం బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడికి మండలంలోని కూకట్లపల్లి గ్రామానికి చెందిన సూర్య డెయిరీ అధినేత ఇప్పల అంజిరెడ్డి సంతమాగులూరు మండలానికి చెందిన సీ. రామకృష్ణ ఈ డ్రోన్‌లను బహూకరించారు. కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు, సంతమాగులూరు సీఐ, బల్లికురవ ఎస్సై నాగరాజు, ఐటి కోర్ ఎస్సై నాయక్ రసూల్ పాల్గొన్నారు.

ముఖ మండప నిర్మాణ విరాళ దాతల పూజలు



అద్దంకి: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థాన నూతన రాతి ముఖ మండప నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన దాతలు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. దానిలో భాగంగా క్షేత్రాధిపతి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమం దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ తిమ్మనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతనంగా నిర్మించిన దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ భవనాన్ని ఏసీ ప్రారంభించారు. దాంతో గతంలో దేవస్థాన ఆవరణలోని ప్రహరీకి అనుకుని నిర్మించిన తాత్కాలిక కార్యాలయాన్ని ఖాళీ చేశారు.

విజన్ ప్లాన్ తయారీకి సహకరించాలి



పర్చూరు(చినగంజాం): స్వర్ణాంధ్ర విజన్–2047 కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ విజన్ ప్లాన్ తయారీకి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి డ్వామా పీడీ ఏ విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపీడీఓలు, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే మండల స్థాయి, జిల్లా స్థాయి యాక్షన్ ప్లాన్ తయారు చేశారని తెలిపారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీబీ నిర్మూలన గ్రామంగా జరుబులవారిపాలెం

కారంచేడు: 2024–25 సంవత్సరంలో గ్రామంలో ఒక్క టీబీ కేసు కూడా నమోదు కాలేదని.. అందుకు జరుబులవారిపాలెం గ్రామ పంచాయితీకి బాపట్ల కలెక్టర్ నుంచి సర్టిఫికెట్ పంపిణీ చేశారని గ్రామ సర్పంచ్ మాదాసు కుమారి తెలిపారు. శుక్రవారం ఆమె సాక్షితో మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ సర్వేలో గ్రామంలో టీబీ వ్యాధిబారిన పడిన వారు లేకపోవడంతో ఈ అవార్డుకు ఎంపిక చేశారన్నారు. కలెక్టర్ నుంచి జ్ఞాపికతో పాటు, సర్టిఫికెట్‌ను అందించారన్నారు. గ్రామంలో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు అందిస్తున్న సేవలతో పాటు, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



వర్షం ఉధృతికి పొంగి పొర్లుతున్న కప్ప వాగు



వాగు వద్ద కాపలా ఉన్న సీఐ రమణయ్య, పోలీసులు

ఎండల్లో వానలు.. పొంగిన వాగులు

- ఉధృతంగా ప్రవహిస్తున్న కప్ప వాగు
- పర్చూరు–ఇంకొల్లు మధ్య రాకపోకలు బంద్

ఇంకొల్లు(చినగంజాం)/మార్టూరు/యద్దనపూడి: నిండు వేసవిలో వరుణుడు చల్లటి వాతావరణాన్ని అందించాడు. భారీ వర్షం కారణంగా ఇంకొల్లు ప్రాంతంలో చుట్టుపక్కల వాగులు పొంగి పొర్లుతున్నాయి. శుక్రవారం వేకువ జామున ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో వర్షం ఉధృతి ఎక్కువగానే ఉంది. యద్దనపూడి మండలంలో తీవ్రంగా ఉండగా మిగిలిన ప్రాంతాలలో తక్కువగానే ఉంది. అయితే కురిసిన భారీ వర్షంతో వాగుల్లో నీరు ఎగువ ప్రాంతాల నుంచి రావడంతో వాగులలో నీరు ఉధృతంగా ప్రవహించాయి. మండల పరిధిలోని పూసపాడు అడ్డరోడ్డు వద్ద ఉన్న కప్ప వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఇంకొల్లు–పర్చూరుల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ద్విచక్రవాహనాలు సైతం వాగు దాటి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వాగు ఉధృతంగా ప్రవహించడంతో ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ప్రయాణికులు వాగు అవతలవైపు నుంచి శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జి మీదుగా నడిచి రెండో వైపునకు చేరి అక్కడి నుంచి ఆటోలు తదితర వాహనాలలో గమ్యస్థానాలను చేరుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పర్చూరు ఇంకొల్లు మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి.

ప్రమాదాలు జరగకుండా పోలీసుల చర్యలు..

భారీ వర్షం కారణంగా కప్ప వాగు పొంగి పొర్లడంతో రాకపోకలకు అంతరాయం కలగడంతో ప్రమాదాలు చోటుచేసుకోకుండా పోలీసులు సత్వర చర్యలు చేపట్టారు. ఇంకొల్లు సీఐ వైవీ రమణయ్య కప్ప వాగును పరిశీలించి ఆయన ఆధ్వర్యంలో వాగులోకి ప్రజలు ఎవరూ వెళ్లకుండా ఉండేలా చర్యలు చేపట్టారు.

■ మార్టూరు మండలంలో శుక్రవారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. వేకువ జామున మూడున్నర గంటల నుంచి 5 గంటల మధ్య కురిసిన వర్షపాతం ఐదు సెంటీ మీటర్లు నమోదైనట్లు మండల వ్యవసాయ అధికారి అంజిరెడ్డి తెలిపారు. ఈ వర్షంతో వేసవి వడ గాల్పులతో సతమతమవుతున్న ప్రజలు ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో ఊపిరి పీల్చుకున్నారు. పచ్చిరొట్ట పైరు సాగుకు అనుకూలంగా ఉంటుందని ఏవో తెలిపారు.



పంగులూరు ప్రధాన రోడ్డు మార్గంలో నిలిచిన నీరు

పొంగిన వాగులు.. జనం ఇక్కట్లు

యద్దనపూడి మండలం తనుబొద్దివారిపాలెం, మున్నంగివారిపాలెం, పోలూరు, గ్రామాల మధ్య విద్యుత్ స్తంభాలు ఒరిగిపోవటంతో వాటిని సరిచేశారు. వర్షం కారణంగా వాగులు పొంగిపొర్లటంతో యద్దనపూడి, పూనూరు, పోలూరు, తదితర గ్రామాల్లో మంచినీటి చెరువులో నీరు చేరాయి. యనమదల, అనంతవరం, గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో వర్షపు నీరు చేరటంతో అధికారులు పొక్లెయిన్ సాయంతో నీటిని మళ్లించారు.

■ కారంచేడు మండలంలో శుక్రవారం వేకువజామున కురిసన వర్షంతో గ్రామాల్లో వాతావరణం చల్లబడింది. వేకువజామున 3:30 గంటల నుంచి 5 గంటల వరకు కురిసిన వర్షంతో ఇప్పటి వరకు వేసవి తాపంతో అల్లాడిన ప్రజలకు ఉపశమనం కలిగింది.

కొద్దిపాటి వర్షానికే రోడ్లపై నిలిచిన నీరు..

జే. పంగులూరు: శుక్రవారం రాత్రి కురిసిన కొద్దిపాటి వర్షానికి పంగులూరు గ్రామంలోని ప్రధాన రోడ్లు పూర్తిగా జలమయం అయ్యాయి. వాహనదారులు, జనం ఇబ్బందులు పడ్డారు. నిత్యం రద్దీగా ఉండే పంగులూరు ఆర్అండ్‌బీ రోడ్డుపై నీరు నిలిచిపోయింది. సరైన డ్రైనేజీ లేనందున రోడ్లపై నీరు నిలిస్తే ఇక వర్షాకాలంలో పరిస్థితి ఏంటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచాలని కోరుకుంటున్నారు.

దోమల నివారణతో డెంగీ దూరం



చీరాలలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది



చినగంజాంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది



స్వర్ణలో దోమలపై అవగాహన ర్యాలీ ప్రారంభిస్తున్న డాక్టర్ హస్మప్రియ, సిబ్బంది

- జాతీయ డెంగీ దినోత్సవం

చినగంజాం/కారంచేడు/ఇంకొల్లు(చినగంజాం): దోమల నివారణతో డెంగీ వ్యాధిని దూరం చేయొచ్చని.. దోమల వ్యాప్తిని నివారించేందుకు ప్రజలంతా వైద్య, ఆరోగ్య శాఖతో భాగస్వాములై అప్రమత్తంగా ఉండాలని చీరాల మలేరియా యూనిట్ అధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా చినగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సాయి శ్రీచరణ్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా చినగంజాం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, డెంగీ వంటి వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి శుక్రవారం రోజును ఫ్రైడ్‌ను డ్రైడే గా పాటించాలని, నీటి నిల్వలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

■ కారంచేడు, స్వర్ణ పీహెచ్‌సీల పరిధిలో ఆయా పీహెచ్‌సీల వైద్యాధికారులు డాక్టర్ జీ సురేష్‌బాబు , డాక్టర్ హస్మప్రియల ఆధ్వర్యంలో జాతీయ డెంగీ నివారణ సందర్భంగా ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో వైద్యాధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరూ దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. దోమల నిర్మూలన కోసం గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది సహకారంతో ఫాగింగ్, ఎబేట్ స్ప్రేయింగ్‌లు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ వీ నాగేశ్వరరావు, హెచ్ఈ మీనాకుమారి, హెచ్‌వీ మాధురీసిఫోరా, శ్రీనివాసరావు, సుబ్బారావు, బీ శంకర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

■ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులకు దూరం కావచ్చని ఇంకొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అంజలి అన్నారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ అంజలి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్య సిబ్బందిచే ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యధికారి డాక్టర్ భానుప్రకాశరావు, సీహెచ్ఓ కోటేశ్వరరావు, పీహెచ్ ఎం సహస్ర, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

దోమలు కుట్టకుండా జాగ్రత్తలు అవసరం..

చీరాల టౌన్: అన్ని రోగాలకు మూలకారణమైన దోమలు కుట్టకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పీహెచ్‌సీ వైద్యులు శ్రీదేవి సూచించారు. జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈపురుపాలెం పీహెచ్‌సీ వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది, సచివాలయాల ఉద్యోగులు ఉన్నారు.

చీరాలలో..

చీరాల రూరల్: చీరాల ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల ఆధ్వర్యంలో వైద్యాధికారులు, సిబ్బంది కలసి జాతీయం డెంగీ నివారణ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు యాకోబు, మనిషేనంద, శిరీష, ప్రణయ్, మలేరియా యూనిట్ అధికారి చింతా శేషుబాబు, కెవి. దాస్, అనిల్‌కుమార్, రవికుమార్, బేబమ్మ, ఆరోగ్య సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ఐటీసీ ప్రత్యేక కృషి



విద్యా సామగ్రితో విద్యార్థులు, అంగన్‌వాడీలు

చీరాల టౌన్: విద్యాభివృద్ధికి ఐటీసీ, ప్రథమ్ సంస్థలు కృషి చేస్తూనే ఉంటాయని ఐటీసీ గుంటూరు, తెలంగాణా మేనేజర్లు గౌరీ నాయుడు, జయప్రకాష్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని ఈపురుపాలెం గ్రామంలోని ఐటీడీఎస్ సెక్టార్‌లో నిర్వహించిన సంసిద్ధత మేళా విజయవంతం అయ్యింది. కార్యక్రమానికి హాజరైన ఐటీసీ మేనేజర్లు మాట్లాడుతూ.. చిన్నారులకు అర్థమయ్యే రీతిలో బోధనలు చేయాలన్నారు. పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైందని, చిన్నారుల విద్యాభివృద్ధికి, ఐటీసీ సహకారం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ త్రివేణి, సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సెర్ప్ రుణాలతో మహిళాభివృద్ధి



పొదుపు మహిళలకు సూచనలందిస్తున్న పీడీ శ్రీనివాసరావు

చీరాల టౌన్: మహిళల ఆర్థికాభివృద్ధికి, చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని సమాజంలో మంచి గుర్తింపు కోసం డీఆర్‌డీఏ విరివిగా రుణాలను ఇస్తోందని డీఆర్‌డీఏ పీడీ కె. శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం మండలంలోని వాదరేవులోని మండల సమాఖ్య పరిధిలోని భవనాన్ని పరిశీలించారు. కొద్దిరోజుల్లో పొదుపు మహిళలకు అందించే శిక్షణ కోసం ఈ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలోని పొదుపు మహిళలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పీడీ మాట్లాడుతూ.. మహిళలు స్వయంశక్తితో రాణించడంతో పాటుగా చిన్నపరిశ్రమలు స్థాపించడం ద్వారా ఆర్థిక చేయూత లభిస్తుందన్నారు. మహిళాభ్యుదయానికి డీఆర్‌డీఏ పూర్తి సహకారం చేయూత అందిస్తుందన్నారు. ప్రతి పొదుపు మహిళ తీసుకున్న రుణాలను స్వయం ఉపాది పెంపొందించుకునేందుకు వినియోగించుకుని వృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో సెర్ప్ బ్యాంకు లింకేజీ డైరెక్టర్ రమాదేవి, మూర్తి, విన్సెంట్, ఏసీ సుబ్బారావు, ఏపీఎంలు మధుసూదనరావు, అంజిబాబు, మండల సమాఖ్య ప్రతినిధులు, వీఓఏలు పాల్గొన్నారు.

పీఎం జన ఆరోగ్య యోజన లక్ష్యాన్ని పూర్తిచేయాలి



ఈ-కేవైసీ నమోదు చేస్తున్న వైద్యాధికారి కీర్తి సరోజ్

చినగంజాం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన కార్డుల లక్ష్యాన్ని వైద్య ఆరోగ్య సిబ్బంది పూర్తి చేయాలని ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ బాపట్ల జిల్లా కో ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని కడవకుదురు గ్రామంలోని పీఎంజేఏవై ఈ–కేవైసీ క్యాంపును ఆయన సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా సుమారు రూ.30 వేలకు పైగా ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స పొందవచ్చని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రజలు పథకం ప్రయోజనాలను పొందవచ్చని తెలిపారు. ప్రజలందరూ ఈ–కేవైసీ చేయించుకొని కార్డు పొందాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో 104 నోడల్ అధికారి బీవీ బ్రహ్మం, డివిజనల్ మేనేజర్ జే నాగేశ్వరరావు, సంతరావూరు వైద్యాధికారి కీర్తి సరోజ్, హెచ్ఈఓ వెంకటరమణ, హెల్త్ సూపర్ వైజర్స్ శ్రీధర్, మాధవి, వరదానం, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశాలు, 104 డీఈఓ పాదిలి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో ఒత్తిళ్లకు చెక్



ఎంపీడీవోకు కిట్ అందజేస్తున్న వైద్యాధికారి

బల్లికురవ: ప్రతి ఒక్కరూ ప్రతిరోజు వ్యాయమ ఫిజియోథెరపీతో ఒత్తిళ్లకు చెక్ పెట్టవచ్చని ఎంపీడీవో కుసుమ కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నిజాం ఫిజియోథెరపీ వైద్యాధికారులచే స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆరోగ్యం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వైద్యాధికారులు ఆర్ వెంకటరమణ, డీ రాంజీ గోవింద్ మాట్లాడుతూ మైగ్రేన్, గ్యాస్టిక్ సమస్యలు, వెన్ను, మెడ మోకాళ్ల నొప్పుల నివారణకు చేయాల్సిన వ్యాయాలను వివరించారు. సెల్ ఫోన్‌ను మగవారు ఎడమచేతి వైపు ప్యాంట్ జేబులో, మహిళలు హ్యాండ్ బ్యాగ్‌లో పెట్టుకోవాలన్నారు. సదస్సులో డిప్యూటి ఎంపీడీవో దాసరి సుమతి, సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జానపద కళాపీఠం వార్షికోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రమౌళి

అద్దంకి: ప్రతిఏటా నిర్వహిస్తున్న రీతిలో జానపత కళాపీఠం వార్షికోత్సవ కార్యక్రమాన్ని నేడు నిర్వహించనున్నట్లు కళాపీఠం అధ్యక్షుడు జ్యోతి చంద్రమౌళి చెప్పారు. శుక్రవారం పట్టణంలోని ఒక ప్రైవేటు కార్యాలయంలోకళాపీఠం కార్యవర్గం సమావేశమై కార్యక్రమ వివరాలను తెలిపే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జ్యోతి చంద్రమౌళి మాట్లాడుతూ నేటి ఉదయం 9 గంటలకు చిన్ని శాంతయ్య పిచ్చమ్మ సేవాసదన్‌లో జ్యోతి ప్రజ్వలన, తరువాత బౌద్ధం–సాంఘిక రాజకీయ దృక్పథాలు ప్రసంగం, ఇతర ప్రసంగ కార్యక్రమాలు సాయంత్రం చెన్నుపల్లి నాగేశ్వరరావు కోలాట కార్యక్రమం, మాస్టర్ జీవయ్య దప్పు విన్యాసం, ఉంటుందని చెప్పారు. 6 గంటలకు ప్రముఖులచే కార్యక్రమ నిర్వాహకులకు జ్ఞాపికలు అందజేసే కార్యక్రమం, 7.30 గంటలకు సాహిత్య కళాపురస్కారాల ప్రదానం ఉంటుందని వివరించారు. కార్యక్రమానికి జానపదులు, ప్రజలు, కళాకారులు, కళాభిమానులు తప్పక హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఆవిష్కరణ కార్యక్రమంలో యూ దేవపాలన, ధర్మవరపు శ్రావన్‌కుమార్, చెన్నుపల్లి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

ధ్వజ స్తంభాల ఊరేగింపు



ఊరేగింపు నిర్వహిస్తున్న మూలవిరాట్‌లు

ఇంకొల్లు(చినగంజాం): మండల పరిధిలోని నాగండ్ల గ్రామంలో వేంచేసి ఉన్న గంగా పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి వైభవంగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం స్వామి వారి మూలవిరాట్‌లను, ధ్వజ స్తంభాలను వాహనంపై ఉంచి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. శివనామస్మరణతో మేళతాళాలతో ఉరేగింపు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి మీనిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు.

కౌలు రైతులంతా గుర్తింపు కార్డులు పొందాలి



బల్లికురవలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అశోక్

బల్లికురవ: పొలాలు సాగు చేస్తున్న కౌలు రైతులంతా గుర్తింపు కార్డులు పొందాలని వ్యవసాయాధికారిణి ఎస్‌పీపీ కుమారి కోరారు. శుక్రవారం బల్లికురవ, ముక్తేశ్వరం గ్రామాల్లో కౌలు రైతులకు గుర్తింపు కార్డులపై అవగాహన సదస్సు న్విహించారు. వీఆర్వో అశోక్ మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చినందువల్ల భూ యజమానికి ఎలాంటి నష్టాలు ఉండవని ప్రకృతి వైపరిత్యాలతో పంట నష్టపోనప్పుడు భీమా, వ్యవసాయ రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీలు పొందవచ్చని రెవెన్యూ రికార్డులో కౌలురైతు పేరు చేర్చే ప్రసక్తి ఉండదని హామీ ఇచ్చారు. అర్హులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కుంకలమర్రు (కారంచేడు): కౌలు రైతులు తమ భూయజమానుల సహకారంతో తీసుకొనే కౌలు కార్డుల వలన భూ యజమానులకు ఎలాంటి నష్టం ఉండదని తహసీల్దారు జీ నాగరాజు అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని కుంకలమర్రు గ్రామ పంచాయితీ వద్ద ఏర్పాటు చేసిన కౌలు రైతుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏఓ కే సుధీర్‌బాబు, వీఏఏలు ఎం భవానీ, సయ్యద్ షఫియా, గ్రామస్తులు, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు చేయాలి



బొజ్జా సురేష్

పర్చూరు(చినగంజాం): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే బదిలీలలో ప్రతి పాఠశాలలో రోల్‌తో సంబంధం లేకుండా కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు బొజ్జా సురేష్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు పేరుతో 3,4,5 తరగతులను మోడల్ పాఠశాలలో విలీనం చేయడం వలన ఆ పాఠశాలలో విద్యార్థుల రోల్ తగ్గి, పాఠశాలలోని ఉపాధ్యాయులు రేషనలైజేషన్‌కు గురి కావాల్సి వస్తుందన్నారు. 2021 తరువాత బదిలీ కాబడి ప్రస్తుతం రేషనలైజేషన్‌కు గురైన ఉపాధ్యాయులకు పాత స్టేషన్ పాయింట్స్, రేషనలైజేషన్ పాయింట్స్ ఇచ్చి వారికి న్యాయం చేయాలని కోరారు. ఉన్నత పాఠశాలలో 1:30 ప్రకారం సబ్జక్టు ఉపాధ్యాయులను కేటాయించాలని సమాంతర మీడియంలు కేటాయించాలని, మోడల్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంలుగా, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు ఇచ్చి నియమించాలని, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు నిర్వహించాలని ఆయన కోరారు.

సరస్వతి అమ్మవారి మండపం ప్రారంభం



మండపాన్ని ఆవిష్కరిస్తున్న వాకర్స్, పూర్వవిద్యార్థులు

చీరాల రూరల్: పాఠశాల ఆవరణలో చదువుల తల్లి సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ ఎస్ఆర్ అండ్ పీఎం చీరాల వాకర్స్ అసోసియేషన్, హైస్కూలు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఆర్ అండ్‌పిఎం హైస్కూలు ఆవరణలోని రూ. 90 వేల ఖర్చుతో నూతనంగా నిర్మించిన మండపాన్ని ముఖ్య అతిథులుగా హాజరైన ఏఎంసి చైర్మన్ కొతవరపు జనార్దన్, సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్‌కుమార్ చేతులు మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసోసియేషన్ సభ్యులు తమ ఆరోగ్యాలను కాపాడుకోవడమే కాకుండా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో వాకర్స్ అధ్యక్షుడు పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ల గురుప్రసాద్, నారాయణమూర్తి, దోగుపర్తి వెంకట సురేష్, చీమకుర్తి బాలకృష్ణ, ఎస్. సుబ్బరామయ్య సభ్యులు పాల్గొన్నారు.